# అక్షర దర్బార్

www.aksharadarbar.com

Voice of the people




## సీఎస్ ను కలిసిన జిల్లా కలెక్టర్

అక్షరదర్బార్, హనుమకొండ: కొద్ది రోజుల క్రితం రాష్ట్ర నూతన ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన సంజయ్ జాజూను హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ మంగళవారం సాయంత్రం హైదరాబాద్‌లోని సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.


బుధవారం 8, జూలై 2026 | సంపుటి :03 | సంచిక :143 | పేజీలు :05 | వెల ₹5




# కొండా ఫైర్

## దేవాదాయ శాఖలో చెలరేగిన 'ప్రొటోకాల్' వివాదం

- ఎమ్మెల్యే కడియం శ్రీహరి తీరుపై మంత్రి సురేఖ మండిపాటు
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఫిర్యాదు
- 'రూల్స్ ఆఫ్ బిజినెస్' ఉల్లంఘించారంటూ లేఖ

స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి వ్యవహారశైలిపై దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. మంత్రిగా తనకు ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా, దేవాదాయ శాఖ అధికారులతో కడియం శ్రీహరి అధికారిక సమీక్ష నిర్వహించడంపై ఆమె ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి అధికారికంగా ఫిర్యాదు చేశారు. కడియం శ్రీహరి ప్రభుత్వ పరిపాలనా విధానాలను, మంత్రిగా తన అధికార పరిధిని పూర్తిగా బేఖాతరు చేశారని సీఎంకు రాసిన లేఖలో మంత్రి సురేఖ పేర్కొన్నారు.


– అక్షరదర్బార్, వరంగల్

## రేపు రాష్ట్ర గవర్నర్ పర్యటన

- వివిధ కార్యక్రమాల్లో పాల్గొననున్న శివప్రతాప్ శుక్లా
- ఏర్పాట్లపై అధికారులతో అదనపు కలెక్టర్ ఎన్ రవి సమీక్ష



ఈ నెల 9న రాష్ట్ర గవర్నర్ శివప్రతాప్ శుక్లా హనుమకొండ, వరంగల్ జిల్లాల్లో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్ రవి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన హనుమకొండ జిల్లా కలెక్టరేట్ (ఐడీఓసీ)లో డీసీపీ ధారాకవిత, జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాస్‌తో కలిసి పోలీసు, జిల్లా ఉన్నతాధికారులతో గవర్నర్ పర్యటన ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు



## ఇన్నోవా కారు బీభత్సం

- ఇద్దరి ప్రాణాలు బలి
- పాలకుర్తి మండల కేంద్రంలో ఘోరం

జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలో మద్యం మత్తులో ఓ ఇన్నోవా కారు డ్రైవర్ సృష్టించిన బీభత్సం రెండు కుటుంబాల్లో తీరని విషాదాన్ని నింపింది. అతివేగంతో, అడ్డూఅదుపూ లేకుండా దూసుకొచ్చిన కారు రెండు వేర్వేరు చోట్ల బైక్‌లను ఢీకొట్టడంతో ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. రఘునాథపల్లి మండలం వెల్ది గ్రామానికి చెందిన పెంతల వెంకటలక్ష్మి (50), ఆమె భర్త శ్రీనివాస్ కలిసి బైక్‌పై వెళ్తుండగా, పాలకుర్తి మండల కేంద్రంలో మద్యం మత్తులో ఉన్న డ్రైవర్ తన ఇన్నోవా కారుతో వీరి బైక్‌ను బలంగా ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో కారు కింద పడి తీవ్ర గాయాలైన వెంకటలక్ష్మి అక్కడికక్కడే కన్నుమూశారు. ఆమె భర్త శ్రీనివాస్‌కు తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు వెంటనే ఆయన్ను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయన పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది.

-అక్షరదర్బార్, పాలకుర్తి

నాపై అవినీతి నిరూపిస్తే

## రాజకీయ సన్యాసానికి సిద్ధం

- పదేళ్ల 'అలీబాబా దొంగల ముఠా' దోపిడీపై విచారణకు సిద్ధమా?
- హైదరాబాద్‌లో దాక్కుని ప్రెస్‌మీట్‌లా? దమ్ముంటే హనుమకొండకు రా
- మాజీ ఎమ్మెల్యేకు నాయిని రాజేందర్ రెడ్డి సవాల్





# విధుల్లో రాణించాలంటే వృత్తి నైపుణ్యం అవసరం

- వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్ శ్వేత

అక్షరదర్బార్, మామునూర్: పోలీసులు తమ విధుల్లో అత్యుత్తమంగా రాణించాలంటే వృత్తి నైపుణ్యం సొంతం చేసుకోవడం ఎంతో కీలకమని వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్ శ్వేత అన్నారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో మూడు రోజుల పాటు జరిగే భద్రాద్రి జోనల్ పోలీస్ డ్యూటీ మీట్ పోటీలను మంగళవారం ఆమె మామునూర్ పోలీస్ ట్రైనింగ్ సెంటర్ లో ప్రారంభించారు. భద్రాద్రి జోనల్ పరిధిలోని వరంగల్ పోలీస్ కమిషనరేట్, ఖమ్మం పోలీస్ కమీషనరేట్, మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం పోలీస్ విభాగాలకు చెందిన అధికారులు, సిబ్బంది డ్యూటీ మీట్ లో భాగంగా కంప్యూటర్ పరిజ్ఞానం, ఫోరెన్సిక్ సైన్స్, ఫింగర్ ప్రింట్ లిఫ్టింగ్, ప్యాకింగ్, హ్యాండ్లింగ్, బాంబ్ డిస్పోజల్, డాగ్ స్క్వాడ్, ఫోటోగ్రఫీ, వీడియో గ్రఫీ వంటి విభాగాల్లో సిబ్బంది తమ నైపుణ్యాలను ప్రదర్శిస్తున్నారు. ప్రతి విభాగంలో ప్రతిభ కనబర్చిన వారిని, త్వరలో జరిగే రాష్ట్రస్థాయి పోలీస్ డ్యూటీ మీట్ కోసం ఎంపిక చేయడం జరుగుతుంది. ఈ సంవత్సరం రాష్ట్ర స్థాయి పోలీస్ డ్యూటీ పోటీలు మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలోనే నిర్వహించబడతాయి. ఈ సందర్భంగా సీపీ శ్వేత మాట్లాడుతూ ఈ డ్యూటీ మీట్‌లు అధికారులకు తమ నైపుణ్యాలను మెరుగుపర్చే అవకాశం కల్పిస్తాయి. నేరాలను త్వరితగతిన ఛేదించేందుకు, సాక్ష్యాలను శాస్త్రీయంగా విశ్లేషించేందుకు, ప్రజలకు న్యాయం అందించేందుకు ఈ వృత్తి శిక్షణ ఎంతో అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్, అదనపు డీసీపీలు బాలస్వామి, శ్రీనివాస్ తో పాటు జోనల్‌కు చెందిన ఏసీపీలు, ఇన్‌స్పెక్టర్లు, ఆర్ఐలు, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# 12వ వార్డులో ఎస్ఐఆర్‌కు హెల్ప్‌డెస్క్

అక్షరదర్బార్,పరకాల: కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ఎస్ఐఆర్ (ప్రత్యేక ఓటరు జాబితా సవరణ) ప్రక్రియలో ప్రజలకు సహాయంగా పరకాల మున్సిపాలిటీ 12వ వార్డులో కౌన్సిలర్ ఆకుల లావణ్య శ్రీధర్ ఆధ్వర్యంలో హెల్ప్‌డెస్క్ నిర్వహించారు. ఫారాలు నింపడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న వార్డువాసులకు యువకుల సహకారంతో ఫారాలు పూరించి సంబంధిత బీఎల్‌వోలకు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐఆర్‌పై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు పిట్ట కిషోర్, బీరం రాజిరెడ్డి, దంచనల కిరణ్, బీఎల్‌వోలు పసుల సుజాత, ద్రౌమతి, పేరాల సుజాత పాల్గొన్నారు.



# రేపు రాష్ట్ర గవర్నర్ పర్యటన

- వివిధ కార్యక్రమాల్లో పాల్గొననున్న శివప్రతాప్ శుక్లా
- ఏర్పాట్లపై అధికారులతో అదనపు కలెక్టర్ ఎన్ రవి సమీక్ష





అక్షరదర్బార్, హనుమకొండ: ఈ నెల 9న రాష్ట్ర గవర్నర్ శివప్రతాప్ శుక్లా హనుమకొండ, వరంగల్ జిల్లాల్లో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్ రవి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన హనుమకొండ జిల్లా కలెక్టరేట్ (ఐడీఓసీ)లో డీసీపీ ధారాకవిత, జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాస్‌తో కలిసి పోలీసు, జిల్లా ఉన్నతాధికారులతో గవర్నర్ పర్యటన ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, గవర్నర్ పర్యటనకు సంబంధించి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి ప్రతి ఏర్పాటును సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. గవర్నర్ తన పర్యటనలో భాగంగా ఉదయం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లో స్వయం సహాయక సంఘాల మహిళలు ఏర్పాటు చేసిన వివిధ ఉత్పత్తుల ప్రదర్శన స్టాళ్లను పరిశీలిస్తారని తెలిపారు. అనంతరం ఐడీఓసీ సమావేశ మందిరంలో హనుమకొండ, వరంగల్ జిల్లాల అధికారులతో సమావేశమై ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతిష్టాత్మక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పురోగతిపై సమీక్ష నిర్వహిస్తారని వివరించారు. తర్వాత హనుమకొండలోని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీని సందర్శించి అక్కడి సేవా కార్యక్రమాలను పరిశీలిస్తారని తెలిపారు. అనంతరం హన్మకొండ పెద్దమ్మగడ్డలోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ను సందర్శించి విద్యార్థులతో మాట్లాడి విద్యా ప్రమాణాలు, వసతులను పరిశీలిస్తారని, అక్కడినుంచి భద్రకాళి అమ్మవారి దేవాలయంను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని తెలిపారు. గవర్నర్ పర్యటించే అన్ని ప్రాంతాల్లో భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, విద్యుత్, వైద్య సదుపాయాలు, పార్కింగ్ తదితర ఏర్పాట్లను ఎలాంటి లోటుపాట్లు లేకుండా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ ఎన్ రవి అధికారులను ఆదేశించారు. ప్రతి శాఖకు అప్పగించిన బాధ్యతలను బాధ్యతాయుతంగా నిర్వహించి గవర్నర్ పర్యటనను విజయవంతం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ముఖ్య ప్రణాళికాధికారి సత్యనారాయణ రెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి మేన శ్రీను, అసిస్టంట్ పోలీసు కమిషనర్ నర్సింహారావు, జిల్లా పరిషత్ ప్రధాన కార్యనిర్వహణ అధికారి శేషాద్రి, రెవెన్యూ డివిజనల్ అధికారి వెంకటేష్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధులు డా పి విజయచంద్రారెడ్డి, ఈవీ శ్రీనివాస్ రావు, గోపాల్, పోలీసు, రెవెన్యూ, సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# జీపీల బలోపేతమే లక్ష్యం

- సమగ్ర అభివృద్ధి ప్రణాళికను సమర్థవంతంగా అమలు చేయాలి
- నేటినుంచి సర్పంచులు, గ్రామ కార్యదర్శులకు మూడు రోజుల సమగ్ర శిక్షణ
- కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి సీతక్క ఆదేశం



అక్షరదర్బార్, హనుమకొండ: గ్రామ పంచాయతీలను ఆర్థికంగా, పరిపాలనాపరంగా మరింత బలోపేతం చేసి, గ్రామాల సమగ్ర అభివృద్ధిని సాధించడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి గ్రామ పంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళిక అమలు, 16వ ఆర్థిక సంఘం నిధుల వినియోగం, గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్లు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లతో ఆమె వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

**ప్రజల అవసరాలకు అనుగుణంగానే ప్రణాళికలు**

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీల అభివృద్ధి ప్రణాళికలు స్థానిక ప్రజల అవసరాలకు అనుగుణంగానే రూపొందించాలని సూచించారు. ప్రతి గ్రామం తన అవసరాలను గుర్తించి, దీర్ఘకాలిక అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకొని సమగ్ర ప్రణాళికలు రూపొందించేలా అధికారులు మార్గనిర్దేశం చేయాలని అన్నారు. "గ్రామస్థాయిలో ఖర్చు చేసే ప్రతి రూపాయి ప్రజల ప్రయోజనాలకే వినియోగించాలి. నిధుల వినియోగంలో పూర్తి పారదర్శకత, జవాబుదారీతనం పాటిస్తూ నిబంధనలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపట్టాలి." అని మంత్రి సీతక్క అన్నారు.

**16వ ఆర్థిక సంఘం నిధులపై అవగాహన**

16వ ఆర్థిక సంఘం నిధుల వినియోగంపై ప్రతి సర్పంచ్, గ్రామ పంచాయతీ కార్యదర్శికి పూర్తి అవగాహన కల్పించాలని, గ్రామాల అవసరాలకు అనుగుణంగా ప్రాధాన్యతలను నిర్ణయించి పనులు చేపట్టాలని మంత్రి సూచించారు. ఈ నెల 8, 9, 10 తేదీల్లో జిల్లాల వారీగా సర్పంచులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, సంబంధిత అధికారులకు మూడు రోజుల సమగ్ర శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ శిక్షణలో గ్రామ పంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళిక, నిధుల వినియోగం, గ్రామ పాలన, ఆర్థిక నిర్వహణ, చట్టపరమైన అంశాలపై విస్తృత అవగాహన కల్పించాలని ఆదేశించారు.

**వర్షా కాలం వేళ అప్రమత్తత అవసరం**

ప్రస్తుత వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని గ్రామాల్లో తాగునీటి సరఫరా, పారిశుద్ధ్యం, మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రి సూచించారు. గ్రామాల్లో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. గ్రామాలు అభివృద్ధి చెందితేనే రాష్ట్ర సమగ్రాభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్న మంత్రి, ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు.

**వీసీలో పాల్గొన్న అధికారులు**

హనుమకొండ జిల్లా కలెక్టరేట్ నుండి నిర్వహించిన ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా అదనపు కలెక్టర్ ఎన్ రవి, జిల్లా పరిషత్ ప్రధాన కార్యనిర్వహణ అధికారి శేషాద్రి, జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీరమాకాంత్, పంచాయతీరాజ్ కార్యనిర్వాహక ఇంజనీర్ సైదుల్ రెడ్డి, జిల్లా పరిషత్ అదనపు ప్రధాన కార్యనిర్వహణ అధికారి శ్రీనివాసరావు, అదనపు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి లక్ష్మీ ప్రసన్న, మిషన్ భగీరథ కార్యనిర్వాహక ఇంజనీర్ రామాంజనేయులు తదితర జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# నాపై అవినీతి నిరూపిస్తే రాజకీయ సన్యాసానికి సిద్ధం

- పదేళ్ల 'అలీబాబా దొంగల ముఠా' దోపిడీపై విచారణకు సిద్ధమా?
- హైదరాబాద్‌లో దాక్కుని ప్రెస్‌మీట్‌లా? దమ్ముంటే హనుమకొండకు రా
- మాజీ ఎమ్మెల్యేకు నాయిని రాజేందర్ రెడ్డి సవాల్

అక్షరదర్బార్, హనుమకొండ: కుడా భూముల వేలంలో అవినీతి జరిగిందంటూ మాజీ ఎమ్మెల్యే, మాజీ కూడా చైర్మన్ హైదరాబాద్‌లో చేసిన ఆరోపణలను వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. వరంగల్‌లో మీడియా ముందుకు వచ్చే ధైర్యం లేక, హైదరాబాద్‌లో దాక్కొని ప్రెస్‌మీట్ పెట్టడం మాజీ ఎమ్మెల్యే దివాళాకోరు రాజకీయాలకు నిదర్శనమని మండిపడ్డారు. నిజంగా ఆరోపణల్లో నిజం ఉంటే హనుమకొండలో ప్రజల మధ్య నిలబడి మాట్లాడాలని, ప్రజలను వదిలేసి హైదరాబాద్‌లో రాజకీయ నాటకాలు ఆడడం హాస్యాస్పదమని విమర్శించారు.

**కుడా వేలం పూర్తిగా పారదర్శకం..**

కుడా భూముల వేలం పూర్తిగా పారదర్శకంగా, ప్రభుత్వ నిబంధనల ప్రకారమే నిర్వహించామని, వేలంలో పాల్గొనే అవకాశం అందరికీ కల్పించామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. వేలంలో పాల్గొనకుండా ఇప్పుడు అవినీతి జరిగిందని అబద్ధాలు ప్రచారం చేయడం రాజకీయంగా మనుగడ కోసం చేస్తున్న చవకబారు ప్రయత్నమని అన్నారు.

**అక్కడ ఫైవ్ స్టార్ హోటల్ కాదు.. శిల్పారామం**

హనుమాన్ టెంపుల్ సమీపంలో ఫైవ్ స్టార్ హోటల్ నిర్మిస్తున్నామని జరుగుతున్న ప్రచారం పూర్తిగా అసత్యమని ఎమ్మెల్యే తేల్చిచెప్పారు. అక్కడ ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రజల కోసం శిల్పారామం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. వరంగల్ అభివృద్ధి కోసం సాఫ్ట్‌వేర్ కంపెనీలు, పారిశ్రామిక సంస్థలు, స్టార్ హోటళ్లను ఆహ్వానించినప్పటికీ ఎవరూ ముందుకు రాకపోవడంతో ప్రజలకు ఉపయోగపడే ప్రభుత్వ ప్రాజెక్టును తీసుకొస్తున్నామని వివరించారు.

**నాపై అవినీతి నిరూపిస్తే రాజీనామా చేస్తా**

"పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో వరంగల్‌ను భూ కబ్జాలు, అక్రమాలు, దోపిడీలు, గుండాయిజంతో అతలాకుతలం చేసిన నాయకులు ఇప్పుడు నీతి, నిజాయితీ గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉంది. మాజీ ఎమ్మెల్యేకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే గతంలో జరిగిన భూ కేటాయింపులు, జీఓల దుర్వినియోగం, ప్రభుత్వ భూముల వ్యవహారాలపై సమగ్ర విచారణకు సిద్ధం కావాలి. నా మీద ఒక్క రూపాయి అవినీతిని ఆధారాలతో నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటాను. కానీ మీ పదేళ్ల పాలనలో జరిగిన వందల అక్రమాలను ప్రజల ముందు పెట్టే ధైర్యం మాకు ఉంది" అని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సవాల్ విసిరారు.

**అభివృద్ధిని చూసి ఓర్వలేకే ఈ దుష్ప్రచారం..**

అలీబాబా దొంగల ముఠాను మించిన దోపిడీలు చేసి ఇప్పుడు అభివృద్ధిని అడ్డుకునేందుకు దుష్ప్రచారం చేస్తున్నారని ఎమ్మెల్యే ధ్వజమెత్తారు. పదేళ్లలో వరంగల్‌కు ఏమి చేయని వారు, మూడు సంవత్సరాల్లో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక అబద్ధాల ప్రచారానికి దిగుతున్నారని మండిపడ్డారు. ప్రస్తుతం వరంగల్‌కు విమానాశ్రయం, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, కోచ్ ఫ్యాక్టరీ, మౌలిక వసతుల అభివృద్ధి వంటి కీలక ప్రాజెక్టులు అమలు అవుతున్నాయని, ప్రజలు ఈ మార్పును గమనిస్తున్నారని తెలిపారు.



**తీర్పు ప్రజలే చెబుతారు..**

ప్రజల్లో ఆదరణ కోల్పోయిన బీఆర్ఎస్ నాయకులు ప్రతిరోజూ దుష్ప్రచారాలను ఆయుధంగా చేసుకుని రాజకీయ మనుగడ కోసం ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. "ఎన్నికలు వచ్చినప్పుడు ప్రజలే తీర్పు చెబుతారు. మీ పదేళ్ల పాలనకు, మా మూడేళ్ల పాలనకు మధ్య తేడా ఏమిటో వరంగల్ ప్రజలకు స్పష్టంగా తెలుసు. అబద్ధాలతో కాదు...అభివృద్ధితోనే ప్రజల విశ్వాసాన్ని గెలుచుకుంటాం" అని నాయిని స్పష్టం చేశారు.

# కుడా భూముల వేలంలో రూ.70 కోట్ల దోపిడీ

- దేవుడి భూములను కూడా స్టార్ హోటళ్లకు కట్టబెడుతున్నారు
- వెంటనే కుడా ఆఫ్-లైన్ టెండర్లను రద్దు చేసి ఆన్‌లైన్ వేలం పెట్టాలి
- బీఆర్ఎస్ నేతలు వినయ్ భాస్కర్, యాదవ రెడ్డి ధ్వజం

అక్షరదర్బార్, హైదరాబాద్: కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (కుడా) భూముల వేలంలో కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడ్డారని అసెంబ్లీ మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్, కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవ రెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. మంగళవారం తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ.. వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, కుడా చైర్మన్ వెంకట్రామిరెడ్డి కలిసి కుడా ఆస్తులను అప్పనంగా పెద్దలకు కట్టబెడుతున్నారని మండిపడ్డారు. దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత మాటలతో అధికారంలోకి వచ్చిందని నిప్పులు చెరిగారు. కుడా పరిధిలో సుమారు రూ.70 కోట్ల అవినీతి జరిగిందని, కుంటలను కబ్జా చేసి బిల్డర్లకు అప్పగిస్తున్నారని ఆరోపించారు. హనుమాన్ టెంపుల్ సమీపంలోని 5 ఎకరాల దేవుడి భూమిని స్టార్ హోటల్‌కు కట్టబెట్టేందుకు కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. వెంటనే ఈ కుడా టెండర్లను సీఎం రేవంత్ రెడ్డి రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

– రూ.100 కోట్ల భూమిని రూ.49 కోట్లకే కట్టబెట్టారు




కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవ రెడ్డి మాట్లాడుతూ.. నగరంలో అత్యంత విలువైన బాలసముద్రం ఏరియాలోని రెండున్నర ఎకరాల ప్రైమ్ ల్యాండ్‌ను అప్పటి కలెక్టర్ ఆమ్రపాలి కుడాకు అప్పగిస్తే, ఇప్పుడు దాన్ని ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి, కుడా చైర్మన్ కలిసి సిండికేట్‌గా మారి తక్కువ ధరకే కట్టబెట్టారని ఆరోపించారు. "6,697 గజాలను వేలంలో పెడితే కుడాకు రూ.100 కోట్ల ఆదాయం రావాలి. కానీ సిండికేట్ వల్ల కేవలం రూ.49 కోట్లే వచ్చింది. నర్సంపేట రోడ్డులో కమర్షియల్ ప్లాట్ రేట్లను తగ్గించి కుడాకు రూ.70 కోట్ల నష్టం తెచ్చారు" అని వివరించారు. బీఆర్ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధిపై తాము చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు. ఈ ప్రెస్ మీట్ లో దివ్యాంగుల కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ కె వాసుదేవ రెడ్డి, రైతు విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# ఇన్నోవా కారు బీభత్సం

- ఇద్దరి ప్రాణాలు బలి
- పాలకుర్తి మండల కేంద్రంలో ఘోరం

అక్షరదర్బార్, పాలకుర్తి: జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలో మద్యం మత్తులో ఓ ఇన్నోవా కారు డ్రైవర్ సృష్టించిన బీభత్సం రెండు కుటుంబాల్లో తీరని విషాదాన్ని నింపింది. అతివేగంతో, అడ్డూఅదుపూ లేకుండా దూసుకొచ్చిన కారు రెండు వేర్వేరు చోట్ల బైక్‌లను ఢీకొట్టడంతో ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. రఘునాథపల్లి మండలం వెల్ది గ్రామానికి చెందిన పెంతల వెంకటలక్ష్మి (50), ఆమె భర్త శ్రీనివాస్ కలిసి బైక్‌పై వెళ్తుండగా, పాలకుర్తి మండల కేంద్రంలో మద్యం మత్తులో ఉన్న డ్రైవర్ తన ఇన్నోవా కారుతో వీరి బైక్‌ను బలంగా ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో కారు కింద పడి తీవ్ర గాయాలైన వెంకటలక్ష్మి అక్కడికక్కడే కన్నుమూశారు. ఆమె భర్త శ్రీనివాస్‌కు తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు వెంటనే ఆయన్ను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయన పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది.

**గూడూరులో మరొకరు**

మొదటి ప్రమాదం జరిగిన కొద్దిసేపటికే, అదే కారుతో డ్రైవర్ మరింత వేగంగా పారిపోయే ప్రయత్నం చేశాడు. ఈ క్రమంలో గూడూరు గ్రామ సమీపంలోకి రాగానే మరో బైక్‌ను బలంగా ఢీకొట్టాడు. ఈ రెండో ప్రమాదంలో కిష్టాజీ గూడెం గ్రామానికి చెందిన వడ్లకొండ రంజిత్ (29) అనే యువకుడు కారు కింద నలిగి అక్కడికక్కడే దుర్మరణం పాలయ్యాడు. ఒకే కారు కొన్ని నిమిషాల వ్యవధిలో ఇద్దరి ప్రాణాలను బలిగొనడం పాలకుర్తి, గూడూరు పరిసర ప్రాంతాల్లో విషాదం నింపింది. సమాచారం అందగానే పోలీసులు ఘటనా స్థలాలకు చేరుకుని మృతదేహాలను పోస్ట్‌మార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

# పరకాలలో అదనపు కలెక్టర్ విస్తృత పర్యటన

- హాస్టల్ తనిఖీ
- రీ సర్వేపై రైతులకు అవగాహన..
- ఎస్ఐఆర్ ప్రక్రియ వేగవంతం చేయాలి
- అదనపు కలెక్టర్ ఎన్ రవి

అక్షరదర్బార్, పరకాల: హనుమకొండ అదనపు కలెక్టర్ ఎన్ రవి మంగళవారం పరకాలలో విస్తృతంగా పర్యటించి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ముందుగా పరకాల రెవెన్యూ డివిజనల్ అధికారి, తహసీల్దార్‌తో కలిసి మల్లక్కపేటలోని టీఎస్‌డబ్ల్యూఆర్ఐఈఎస్ (గురుకుల) హాస్టల్‌ను తనిఖీ చేశారు. హాస్టల్ ఆవరణ, తరగతి గదులు, వంటశాలను పరిశీలించి విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం రాజుపేట గ్రామంలో నిర్వహించిన భూముల రీ సర్వే అవగాహన సదస్సులో పాల్గొని రైతులకు రీ సర్వే ప్రక్రియ, దాని ప్రయోజనాలను సవివరంగా వివరించారు. భూ రికార్డుల పారదర్శకత కోసం చేపడుతున్న రీ సర్వే కార్యక్రమానికి రైతులు పూర్తి సహకారం అందించి విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో పరకాల ఆర్డీఓ డివిఎస్ వెంకన్న, స్థానిక తహసిల్దార్ విజయలక్ష్మి, పరకాల మున్సిపల్ చైర్మన్ పావుశెట్టి సునీల్ కుమార్, స్థానిక కౌన్సిలర్‌తో పాటు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు. తదుపరి పరకాల పట్టణంలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని పరిశీలించారు. బీఎల్ఓలు ఎన్యూమరేషన్ ఫారాలు సక్రమంగా సేకరిస్తున్నారా అని ఆరా తీసి, వాటిని ఆన్‌లైన్‌లో త్వరితగతిన నమోదు చేయాలని అధికారులకు ఆదేశించారు.



# హరిహర క్షేత్రంగా పరకాల అయ్యప్ప స్వామి ఆలయం

- 12న శ్రీ వెంకటేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన
- డా.సిరంగి సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో ఆలయ విస్తరణ
- భక్తులు విజయవంతం చేయాలని కమిటీ విజ్ఞప్తి



అక్షర దర్బార్, పరకాల : పరకాల పట్టణంలోని శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో ఈ నెల 12న శ్రీ వెంకటేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ ప్రకటించింది. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ ప్రముఖ వైద్యులు, ఆలయ ధర్మకర్త డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి ఆలయంతో పాటు శివాలయం, మహాగణపతి ఆలయం, అభయ ఆంజనేయస్వామి ఆలయాల నిర్మాణాన్ని చేపట్టినట్లు తెలిపారు.శ్రీ వెంకటేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన సందర్భంగా నిర్వహించే ధార్మిక కార్యక్రమాల్లో పరకాల పట్టణంతో పాటు పరిసర మండలాల భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని కోరారు. అయ్యప్ప స్వామి ఆలయ ప్రాంగణంలో శివాలయం, శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం ఏర్పాటుతో ఈ ఆలయం ఇకపై హరిహర క్షేత్రంగా భక్తులకు ఆధ్యాత్మిక కేంద్రంగా నిలవనుందని పేర్కొన్నారు. గత 15 సంవత్సరాలుగా ఆలయంలో నిత్యపూజలతో పాటు నిరంతర నిత్య అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తూ భక్తులకు సేవలందిస్తున్నట్లు ఆలయ కమిటీ వెల్లడించింది. ఈ నెల 12న జరిగే విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాన్ని భక్తులందరూ విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేసింది.

# కొండా ఫైర్

## దేవాదాయ శాఖలో చెలరేగిన 'ప్రొటోకాల్' వివాదం



- ఎమ్మెల్యే కడియం శ్రీహరి తీరుపై మంత్రి సురేఖ మండిపాటు
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఫిర్యాదు
- 'రూల్స్ ఆఫ్ బిజినెస్' ఉల్లంఘించారంటూ లేఖ

అక్షరదర్బార్, వరంగల్ : స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి వ్యవహారశైలిపై దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. మంత్రిగా తనకు ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా, దేవాదాయ శాఖ అధికారులతో కడియం శ్రీహరి అధికారిక సమీక్ష నిర్వహించడంపై ఆమె ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి అధికారికంగా ఫిర్యాదు చేశారు. కడియం శ్రీహరి ప్రభుత్వ పరిపాలనా విధానాలను, మంత్రిగా తన అధికార పరిధిని పూర్తిగా బేఖాతరు చేశారని సీఎంకు రాసిన లేఖలో మంత్రి సురేఖ పేర్కొన్నారు.

**శాఖా మంత్రిని పక్కనపెట్టి సమీక్షలా?**

దేవాదాయ శాఖకు సంబంధించిన పరిపాలన, విధాన నిర్ణయాలు, అధికారిక సమీక్షలు, అభివృద్ధి కార్యక్రమాల పర్యవేక్షణ అంతా సంబంధిత శాఖా మంత్రి పరిధిలోకి వస్తాయని కొండా సురేఖ స్పష్టం చేశారు. అయినప్పటికీ, కడియం శ్రీహరి నిబంధనలకు విరుద్ధంగా దేవాదాయ శాఖ డైరెక్టర్‌తో పాటు ఇతర ఉన్నతాధికారులను సమావేశపరచడంపై ఆమె అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో పలు దేవాలయాల అభివృద్ధి, నిధుల కేటాయింపులు, మాస్టర్ ప్లాన్ల రూపకల్పన, దేవాలయ భూముల పరిరక్షణ, ఆక్రమణల తొలగింపు వంటి అంశాలపై అధికారులకు గడువులు నిర్దేశించడం ప్రభుత్వ 'రూల్స్ ఆఫ్ బిజినెస్' స్ఫూర్తిని ఉల్లంఘించడమేనని మంత్రి తేల్చిచెప్పారు.

**అనుచిత సంప్రదాయం**

ప్రజా జీవితంలో సుదీర్ఘ అనుభవం ఉన్న ప్రతి ప్రజాప్రతినిధికి శాఖా పరిపాలనా విధానాలపై కనీస అవగాహన ఉంటుందని, అలాంటిది ఒక శాఖా మంత్రిని పూర్తిగా పక్కనపెట్టి సమీక్షలు నిర్వహించడం ప్రభుత్వ పరిపాలనా వ్యవస్థలో అత్యంత అనుచిత సంప్రదాయానికి దారితీస్తుందని మంత్రి సురేఖ ఆందోళన వ్యక్తం చేశారు. ఇటువంటి చర్యల వల్ల ప్రభుత్వంలో పరిపాలనా సమన్వయం దెబ్బతినడమే కాకుండా, అధికార యంత్రాంగంలో తీవ్ర అయోమయ పరిస్థితులు నెలకొనే ప్రమాదం ఉందని పేర్కొన్నారు.

**పార్టీ క్రమశిక్షణా చర్యలకు విజ్ఞప్తి**

**భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే పార్టీ స్థాయిలో తగిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మంత్రి కొండా సురేఖ కోరారు. ఈ వ్యవహారంపై సమగ్రంగా పరిశీలించి, సంబంధిత అంశాలపై వివరణ కోరడంతో పాటు, కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణా కమిటీ ద్వారా విచారణ జరిపించి తగిన చర్యలు తీసుకోవాలని ఆమె తన ఫిర్యాదు లేఖలో విజ్ఞప్తి చేశారు. ఈ పరిణామం రాజకీయంగా చర్చనీయాంశమైంది.**

# విద్యుత్ వినియోగదారుల ప్రజావేదిక

- వినియోగదారుల సమస్యల స్వీకరణ..
- సీజీఆర్ఎఫ్ సభ్యులు, విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు

అక్షరదర్బార్, నడికూడ: టీజీఎన్‌పీడీసీఎల్ ఆధ్వర్యంలో నడికూడ సబ్‌స్టేషన్ పరిధిలో మంగళవారం విద్యుత్ వినియోగదారుల ఫిర్యాదుల పరిష్కారం కోసం సీజీఆర్ఎఫ్ (కన్స్యూమర్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ ఫోరం) ప్రజావేదిక నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీజీఆర్ఎఫ్-1 ఛైర్‌పర్సన్, మెంబర్ (టెక్నికల్) జి. నాగప్రసాద్, మెంబర్ (ఫైనాన్స్) ఎస్. సత్యనారాయణ, స్వతంత్ర సభ్యుడు ఎం. రామారావు, హనుమకొండ ఆపరేషన్ సూపరింటెండింగ్ ఇంజనీర్ (ఎస్ఈ), పరకాల ఏడీఈతో పాటు ఏఈలు, సబ్ ఇంజినీర్లు, విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా వినియోగదారుల నుంచి విద్యుత్ సరఫరాకు సంబంధించిన సమస్యలు, ఫిర్యాదులను స్వీకరించి, సత్వర పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రభుత్వ శాఖలు అందిస్తున్న పథకాలు, శిక్షణా కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలి




# 16 వేల అడుగుల ఎత్తులో తెలంగాణ తల్లి

- హిమాలయాల్లో తెలంగాణ తల్లి
- పరకాల అమరధామం చిత్రాలతో యువ ట్రెక్కర్ చిరంజీవి ఏకు సాహసం



అక్షర దర్బార్,పరకాల: ఉమ్మడి వరంగల్ జిల్లా పరకాల పట్టణానికి చెందిన యువ ట్రెక్కర్ చిరంజీవి ఏకు హిమాచల్‌ప్రదేశ్‌లోని హిమాలయ పర్వత శ్రేణుల్లో సుమారు 16 వేల అడుగుల ఎత్తులో తెలంగాణ తల్లి చిత్రపటం, పరకాల అమరధామం చిత్రపటం, భారత జాతీయ పతాకాన్ని ప్రదర్శించి మరోసారి తెలంగాణ గౌరవాన్ని చాటారు. తీవ్ర చలి, బలమైన గాలులు, క్లిష్టమైన పర్వత మార్గాలను అధిగమిస్తూ ఈ సాహసయాత్రను విజయవంతంగా పూర్తి చేశారు.తెలంగాణ గుర్తింపును ప్రపంచానికి పరిచయం చేయాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు చిరంజీవి తెలిపారు. హిమాలయాల్లో తెలంగాణ తల్లి, పరకాల అమరధామం చిత్రాలతో దిగిన ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారుతున్నాయి.ఇప్పటికే 2022లో కేదార్‌కంఠ ట్రెక్, 2024లో ఎవరెస్ట్ బేస్ క్యాంప్ యాత్ర సందర్భంగా కూడా తెలంగాణ తల్లి చిత్రపటాన్ని ప్రదర్శించిన చిరంజీవి ఏకు, తాజా యాత్రతో మరో ప్రత్యేక ఘనతను తన ఖాతాలో వేసుకున్నారు. "తెలంగాణ తల్లి ఆశీస్సులు, పరకాల అమరవీరుల స్ఫూర్తిని హిమాలయాల ఎత్తుల్లో ప్రదర్శించడం గర్వకారణం. భవిష్యత్తులోనూ ఇలాంటి సాహసయాత్రలు కొనసాగిస్తాను" అని ఆయన పేర్కొన్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి

- వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

అక్షరదర్బార్, నర్సంపేట / నలబెల్లి / దుగ్గొండి : ఎస్ఐఆర్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు.భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు కొనసాగుతున్న ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ డా. సత్య శారద మంగళవారం దుగ్గొండి మండలంలోని లక్ష్మీపురం, దుగ్గొండి, గోపాలపురం గ్రామాల్లో క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఇంటింటి సర్వే, ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ, ఓటరు వివరాల నమోదు, ధ్రువీకరణ ప్రక్రియను పరిశీలించి, బీఎల్‌వోలు నిర్వహిస్తున్న పనితీరుపై ఆరా తీశారు.ఎస్ఐఆర్ ప్రక్రియను భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు పారదర్శకంగా, నిష్పాక్షికంగా, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ సూచించారు. అర్హులైన ప్రతి ఓటరిని గుర్తించి, ఓటరు జాబితా శుద్ధి ప్రక్రియను ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిర్వహించాలని ఆదేశించారు.ప్రజలకు అవసరమైన అవగాహన కల్పిస్తూ, ఇంటింటి సర్వేను సమర్థవంతంగా పూర్తి చేయాలని బీఎల్‌వోలకు సూచించారు.ఎస్ ఐ ఆర్ పరిశీలనలో వచ్చిన రైతులతో గ్రామ పరిస్థితి పంటల విస్తీర్ణం ఏఏ పంటలు వేస్తున్నారు ప్రస్తుత వాతావరణ పరిస్తితులకు అనుగుణంగా తక్కువ నీటి వినియోగం ద్వారా పండించే పంటల కు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.ఈ పరిశీలనలో నర్సంపేట ఆర్డీవో ఉమారాణి దుగ్గొండి తాసిల్దార్ సమ్మక్క , నర్సంపేట తహసిల్దార్ రవిచంద్ర రెడ్డి తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

